జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 30-9-2025 శ్రీకాకుళం సంపుటి: 2 సంచిక: 470 పేజీలు: 4 వెల: రూ.7



## గంజాయి రవాణా, విక్రయంపై..
# నిఘా పెంచండి

* అన్ని కళాశాలల్లో ఈగల్ టీంలు
* జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్
* రెండు నెలల్లో 350 కిలోల పైగా స్వాధీనం
* శక్తి టీంల ద్వారా పర్యవేక్షణ
* 740మంది ఈవ్ టీజర్లపై చర్యలు
* నారీశక్తితో మహిళల భద్రతకు ప్రాధాన్యత
* జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి
* నార్కొటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 29 (వార్త):** జిల్లాలో గంజాయి వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, వర్కర్లు, డ్రైవర్లను లక్ష్యంగా చేసుకుని గంజాయి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో గట్టి నిఘా అవసరమన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన నార్కొటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని కళాశాలల్లో తక్షణమే ఈగల్ కమిటీలు ఏర్పాటు చేసి డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్న ప్రాంతాల్లో కఠిన తనిఖీలు జరపడంతో పాటు బాధితులకు కౌన్సిలింగ్, పునరావాసం కల్పించాలని సూచించారు. స్కూళ్లు, కళాశాలల్లో రెగ్యులర్‌గా అవగాహన సదస్సులు నిర్వహించాలని, డ్రగ్స్ రహిత సమాజంపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరగాలని ఆయన సూచించారు. జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గంజాయి అరికట్టడంలో కేసులు పెట్టడం మాత్రమే లక్ష్యం కాదని, ఒకే వ్యక్తి పదేపదే వాడుతున్నాడంటే నిఘా లోపం ఉన్నట్టేనని పేర్కొన్నారు. చిన్న సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు అందజేయాలని ప్రజలను కోరారు. పోలీసుల ఒక్కరితో కాకుండా ప్రజల సహకారంతోనే ఈ సమస్య నిర్మూలన సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ సమాచారం కోసం 112 లేదా 1972 నంబర్లకు కాల్ చేయాలి అని విజ్ఞప్తి చేశారు.

### 350 కిలోల గంజాయి స్వాధీనం

2025 జులై-ఆగస్టు నెలల్లోనే మొత్తం 350.4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ వ్యవహారంలో 77 మందిని అరెస్ట్ చేసి, 8 వాహనాలను సీజ్ చేసినట్టు చెప్పారు. అరెస్టయిన వారిలో ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని వివరించారు. మహిళా భద్రతకై అమలు చేస్తున్న 'నారీ శక్తి' కార్యక్రమం ఫలితాలు ఇస్తోందని ఎస్పీ తెలిపారు. ఇప్పటివరకు 3079 అవగాహన సదస్సులు, 1984 పెట్రోలింగ్‌లు నిర్వహించగా, 740 మంది ఈవ్ టీజర్లను గుర్తించి చర్యలు తీసుకున్నామని తెలిపారు. 'శక్తి యాప్' ద్వారా అత్యవసర సహాయం కోరితే 5 నిమిషాల్లోనే శక్తి టీంలు సంఘటనా స్థలానికి చేరుకుంటాయని హామీ ఇచ్చారు. మహిళలు తప్పనిసరిగా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు.

### రహదారి భద్రతపై అధికారులకు కీలక ఆదేశాలు

అనంతరం జిల్లాలో రహదారుల భద్రతపై జరిగిన సమీక్షలో, ఇటీవల జరిగిన ప్రమాదాలను పూర్తిగా విశ్లేషించి, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పాఠశాలలు, కళాశాలల వద్ద వేగ నియంత్రణ గట్లు, పెట్రోల్ బంకులలో సీసీ కెమెరాలు, మలుపుల వద్ద బారికేడ్లు, ప్రమాద సూచికలు తప్పక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాద ముప్పు ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, వాహన చోదకుల కోసం విశ్రాంతి స్థలాలను నెలకొల్పాలని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది ఇప్పటివరకు 524 రహదారి ప్రమాదాలు నమోదయ్యాయని ఎస్పీ గణాంకాలు వెల్లడించారు. వీటిలో 178 ప్రాణాంతక ప్రమాదాలు, 346 స్వల్ప ప్రమాదాలు ఉన్నాయని, జాతీయ రహదారి-16 పై అత్యధికంగా 221 ప్రమాదాలు జరిగాయని వివరించారు. ఈ ప్రమాదాలకు కారణమయ్యే అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భద్రతా నియమాలపై ప్రజల్లో తరచుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, పోలీస్, మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, ఇంజనీరింగ్, రవాణా శాఖల అధికారులు హాజరయ్యారు.



## హెూమంలో.. అమ్మవారి
# ప్రతిరూపం

**మందస, సెప్టెంబరు 29(వార్త):** భక్తితో కొలిస్తే.. దేవుడు ఎక్కడైనా ఉంటాడని భక్తులు నమ్ముతుంటారు. భగవంతుని ప్రతిరూపాన్ని చూసి, భక్తులు తన్మయత్వానికి గురవుతుంటారు. మందస మండలంలోని అంబుగాం గ్రామంలో దేవి నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారి సన్నిధిలో నిర్వాహకులు ప్రత్యేక హెూమం నిర్వహించారు. హెూమగుండం నుంచి అగ్నికీలలు ఎగసి పడగా.. అందులో దేవి రూపం కనిపించడంతో భక్తులు జయజయధ్వానాలు పలికారు. భక్తిపారవశ్యం చెందారు.



## కళింగపట్నంలో చోరీ

* పెద్ద ఎత్తున బంగారు అభరణాలు అపహరణ
* జిల్లాలో పెరుగుతున్న దొంగతనాలు

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 29 (వార్త):** జిల్లాలో ఇటీవల వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. పాతపట్నం మండలంలో రెండు రోజుల కిందట రెండిళ్లలో చోరీలు జరిగాయి. ఆదివారం రాత్రి గార మండలం పోర్టు కళింగపట్నంలో మూడిళ్లలో దొంగలు పడి సుమారు 59 తులాల బంగారం ఆభరణాలు, రూ.లక్ష నగదును దోచేశారు. మైలపల్లి శంకరదాస్‌కు చెందిన ఒక ఇంట్లో ఆయన మేనల్లుడు పప్పు దీపక్ (వైజాగ్), మరో ఇంట్లో ఆయన తల్లి పోలమ్మ, ఇంకో ఇంట్లో చెల్లి పద్మావతి నివాసం ఉంటున్నారు. శంకర్‌దాస్ శ్రీకాకుళంలో నివసిస్తున్నారు. పప్పు దీపక్ సీమెన్‌గా పని చేస్తున్నారు. ఉద్యోగరీత్యా విధుల్లో చేరేందుకు ఆదివారం ఉదయం ఇంటికి తాళం వేసి విశాఖపట్నం వెళ్లిపోయారు. శంకర్‌దాస్ తల్లి పోలమ్మ అనారోగ్యం కారణంగా కొన్నాళ్లుగా శ్రీకాకుళంలో ఉంటున్నారు. పద్మావతి కూడా ఆదివారం రాత్రి ఇంటికి తాళం వేసి.. తన అక్క ఇంటికి వెళ్లిపోయింది. సోమవారం ఉదయం ఈ మూడిళ్లకు చెందిన తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గార ఎస్ఐ గంగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని శ్రీకాకుళం నుంచి క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. వారు ఆ మూడిళ్లను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. కాగా, తాళంవేసి ఉన్న ఇళ్లనే దొంగలు టార్గెట్‌గా చేసుకుంటున్నారు.

## 15 కేజీల గంజాయి స్వాధీనం



**పలాస, సెప్టెంబరు 29 (వార్త):** గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్టుచేసి వారి నుంచి 15 కేజీల గంజాయి, రూ.5150 స్వాధీనం చేసుకున్నామని కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ వెల్లడించారు. ఒడిశాకు చెందిన రాజేష్ బెహరా, అమిత్ బర్దన్‌లు గతంలో కర్ణాటకలో తాపీ పనులకు వెళుతున్న సమయంలో బెంగళూరు చెందిన హేన బేగముతో పరిచయం ఏర్పడింది. తాము గంజాయిని పండిస్తామని, కావాలంటే తీసుకువస్తామని హేన బేగం చెప్పారు. 15 కేజీల గంజాయి తెస్తే పదివేలు ఇస్తానని హేన బేగం కోరడంతో వారు ఒప్పుకున్నారు. ఈ మేరకు 15 కేజీల గంజాయిని ఎనిమిది మూటలో పర్లాకిమిడి నుంచి పలాస రైల్వే స్టేషన్ తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.

## 'ప్రిన్సిపల్' వలలో
# శ్రీకాకుళం బలి

* పదివేలు పెట్టి కోట్ల ఆశ
* వారానికి యాభై శాతం వడ్డీ కల
* సామాజిక మాధ్యమం ద్వారా పెట్టుబడి మాయ
* గాలిలో కలిసిన పొదుపు మొత్తం
* చివరికి బ్లాక్ అయిన మోసగాళ్ల ఖాతా
* వందలాది కుటుంబాలకు రూ.కోట్లలో నష్టం
* 'గ్యారంటీ లాభం' వలలో కోట్లు మింగేసిన మోసగాళ్లు
* శ్రీకాకుళం జిల్లాలో వందలాది కుటుంబాలకు కోట్లలో నష్టం

2లో

## కొత్తూరులో భారీ అగ్నిప్రమాదం

* సమాచారమిచ్చినా సకాలంలో స్పందించని అగ్నిమాపక శాఖ సిబ్బంది
* గంటలు గడిచినా రాని ఫైర్ ఇంజన్
* కళ్లెదుటే కాలిబూడిదైన హార్డ్‌వేర్ షాపు
* కోటి రూపాయలపైనే ఆస్తి నష్టం



2లో

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



**కొత్తూరు,సెప్టెంబరు29 (వార్త):** సిరుసువాడ గ్రామంలో సోమవారం సాయంత్రం పిడుగు పడి కోటిలింగాల హరిశ్చంద్రుడు (55) మృతిచెందాడు. పశువులశాఖలకు వెళ్లగా ఒక్కసారిగా అతనిపై పిడుగు పడింది. కుటుంబ సభ్యులు హుటా హుటిన చికిత్స నిమిత్తం హరిశ్చంద్రుడిని కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. హరిశ్చంద్రుడు మృతితో కుటుంబీకులు కన్నీరుమున్నీరయ్యారు.

## యూరియా కొరతపై వైసీపీ పోరాటం

**కొత్తూరు,సెప్టెంబరు 29(వార్త):** వ్యవసాయానికి జీవనాడి అయిన యూరియా కొరతతో కొత్తూరు మండల రైతులు పడుతున్న అగచాట్లు తారస్థాయికి చేరాయి. ఈ సమస్యపై రైతాంగం తరపున వైఎస్సార్సీపీ నాయకులు సోమవారం ఏకంగా యుద్ధభేరి మోగించారు. కొత్తూరు మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సందర్శించి, ఏవోకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఎంపీపీ సవర సావిత్రమ్మ, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణతో పాటు, కుంటిభద్ర సర్పంచ్ అగతముడి రంజిత్, ఎంపీటీసీలు వనుమ లక్ష్మినారాయణ, అగతముడి నాగేశ్వరరావు,సవర రమేష్, గార రాజుల నాయుడు, తిరుమలరావు, మురపాక శంకర్రావు తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రిన్సిపల్ వలలో..
# శ్రీకాకుళం బలి

* పదివేలు పెట్టి కోట్ల ఆశ * వారానికి యాభై శాతం వడ్డీ కల * సామాజిక మాధ్యమం ద్వారా పెట్టుబడి మాయ * గాలిలో కలిసిన పొదుపు మొత్తం * చివరికి బ్లాక్ అయిన మోసగాళ్ల ఖాతా * వందలాది కుటుంబాలకు రూ.కోట్లలో నష్టం * 'గ్యారంటీ లాభం' వలలో కోట్లు మింగేసిన మోసగాళ్లు * శ్రీకాకుళం జిల్లాలో వందలాది కుటుంబాలకు కోట్ల నష్టం




**శ్రీకాకుళం, సెప్టెంబరు 29 (వార్త):** 'ప్రతి వారం యాభై శాతం వడ్డీ.. అరవై వారాలకు కోట్లన్నీ మీవే..!' ఈ తీపి కలలే వలగా వాట్సాప్‌లో 'ప్రిన్సిపల్' పేరుతో నడుస్తున్న మోసపూరిత పెట్టుబడి పథకాలు శ్రీకాకుళం జిల్లాలో వందలాది కుటుంబాలను దెబ్బతీశాయి. కొందరు పదివేల నుంచి మొదలుపెట్టి, చివరికి లక్షల్లో పెట్టుబడి పెట్టగా.. మొత్తం డబ్బు ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదు. అమాయకుల జీవిత పొదుపును వలలో వేసిన ఈ మోసగాళ్లు డిజిటల్ ఖాతాలకు తాళం వేసి, అదనపు డబ్బు అడుగుతూ మాయాజాలం ఆడుతున్నారు.

### కొద్దిగా లాభం.. ఆపై తాళం

'ప్రిన్సిపల్‌బిఈఆర్‌జిబిఎఫ్ ఐబిబి578' అనే వాట్సాప్ గ్రూప్, 'ప్రిన్సిపల్ జి18హెచ్9' అనే చానెల్ ద్వారా మోసగాళ్లు పథకం మొదలుపెట్టారు. రూ.ఐదువేల నుంచి లక్ష రూపాయల వరకు పెట్టుబడి పెట్టమని ప్రలోభపెట్టారు. మొదట కొద్దిగా లాభం ఇచ్చి నమ్మకం తెచ్చుకున్నారు. తరువాత పెట్టుబడిని పెంచమని వత్తిడి చేశారు. చివరికి డబ్బు విత్‌డ్రా చేసుకోవాలంటే 'ప్రాసెసింగ్ ఫీజు' పేరుతో అదనపు డబ్బు అడుగుతూ ఖాతాలకు తాళం వేశారు.

### రిటైర్డ్ ఉపాధ్యాయుడి కష్టసమయం

శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక రిటైర్డ్ ఉపాధ్యాయుడు తొలుత పది వేల రూపాయలు పెట్టాడు. పదమూడు వేల లాభమని చూపించడంతో నమ్మకమొచ్చింది. తరువాత మొత్తం రూ. లక్షలు పెట్టుబడిగా పెట్టాడు. నకిలీ వెబ్‌సైటులో అతని ఖాతాలో ముప్పై ఐదు లక్షలు ఉన్నాయని చూపించారు. కానీ విత్‌డ్రా చేసుకోవాలంటే రూ.12 లక్షల ప్రాసెసింగ్ ఫీజు కావాలని షరతు పెట్టారు. ఏడు లక్షల తొంభై వేల రూపాయలు చెల్లించినా డబ్బు ఒక్క రూపాయి కూడా రాలేదు. చివరికి తన పొదుపు మొత్తం మోసపోయానని బాధతో కన్నీరు మున్నీరయ్యాడు.

### ఓ యువకుడి ఆవేదన..

నగరానికి చెందిన ఒక యువకుడు ఏకంగా ఏడు లక్షల అరవై వేల రూపాయలు పెట్టుబడి పెట్టాడు. ఎనిమిది రెట్లు లాభమని చూపించి, డబ్బు తీసుకోవాలంటే తొమ్మిది లక్షలు అదనంగా పెట్టాలంటూ ఖాతాను బ్లాక్ చేశారు. అతను కూడా చివరికి మోసపోయానని తలపట్టుకున్నాడు.




### పోలీసుల హెచ్చరిక

'బ్యాంకులు గానీ, ఎస్‌ఈబీఐ అనుమతి పొందిన సంస్థలుగానీ ఎప్పటికీ వాట్సాప్ గ్రూపుల ద్వారా పెట్టుబడి పథకాలు నిర్వహించవు. గ్యారంటీ లాభం అన్న పదం వినగానే మోసం అని గుర్తించాలి. ఎవరైనా అనుమానాస్పద పథకాలు చెప్పగానే పోలీసులకు ఫిర్యాదు చేయాలి' అని సైబర్ పోలీసులు ప్రజలకు సూచించారు.

### ఎస్‌ఈబీఐ స్పష్టీకరణ

'మార్కెట్‌లో ఎటువంటి ఖచ్చితమైన లాభం ఉండదు. మా అనుమతి లేకుండా ఎవరూ పెట్టుబడులపై హామీలు ఇవ్వలేరు. ఎప్పటికీ అధికారిక వెబ్‌సైట్లు లేదా రిజిస్టర్ బ్రోకర్ల ద్వారానే పెట్టుబడులు పెట్టాలి' అని ఎస్‌ఈబీఐ అధికారులు తెలిపారు.

### బాధితుల వేదన

'మొదట కొద్దిగా లాభం ఇచ్చి నమ్మకం తెచ్చుకున్నారు. ఆ తర్వాత మా కష్టార్జిత పొదుపు మొత్తం మింగేశారు. మా ఇంటి బంగారం కూడా అమ్మి పెట్టిన డబ్బు అంతా మాయం అయింది' అని ఒక బాధితుడు కన్నీళ్లు పెట్టుకున్నాడు. 'బ్యాంకులు వాట్సాప్‌లో స్కీములు నిర్వహించవని తెలిస్తే మేము మోసపోకుండా ఉండేవాళ్లం" అని మరొకరు వాపోయారు. మొత్తంగా చూస్తే.. 'ప్రిన్సిపల్' పేరుతో అమాయకుల కలలు కూలిపోయాయి. పెట్టుబడి అని పేరుతో వచ్చే తీపి వాగ్దానాలకు ఆకర్షితులవ్వకండి. ఒక్కసారి వలలో పడితే.. పొదుపు మొత్తం మోసగాళ్ల జేబులోకే చేరుతుంది. బాధితుల ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తే తప్ప ఎలాంటి ఆటలు కట్టించడం ఏమాత్రం సాధ్యం కాదు. పరువు పోతుందనే భయంతోనో, తమచుట్టుపక్కల వాళ్లకి చులకన అవుతామనే భావనతోనో బాధితులు బయటకు రావడం లేదు.

# కొత్తూరులో.. అగ్ని ప్రమాదం

* సమాచారమిచ్చినా సకాలంలో స్పందించని అగ్నిమాపక శాఖ సిబ్బంది
* గంటలు గడిచినా రాని ఫైర్ ఇంజన్
* కళ్లెదుటే కాలిబూడిదైన హార్డ్‌వేర్ షాపు
* కోటి రూపాయలపైనే ఆస్తి నష్టం








**కొత్తూరు, సెప్టెంబరు29 (వార్త):** కొత్తూరు మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. బత్తిలి రోడ్డులోని కమల హార్డ్‌వేర్ అండ్ ప్లే వుడ్ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగింది. కోట్లాది రూపాయల ఆస్తి కళ్ల ముందే కాలిబూడిదైంది. కూతవేటు దూరంలోనే అగ్నిమాపక కేంద్రం ఉన్నప్పటికీ, సరైన సమయంలో సాయం అందకపోవడంపై వ్యాపారుల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. వివరాల్లోకి వెళితే.. బత్తిలి రోడ్డులో ఉన్న మెడికల్ షాప్ యజమాని రాత్రి ఒంటి గంట ప్రాంతంలో కమల హార్డ్‌వేర్ అండ్ ప్లే వుడ్ దుకాణంలో మంటలు చెలరేగడాన్ని గమనించి, షాప్ యజమాని వజ్రం (రాజస్థాన్ మార్వాడీ)కు ఫోన్ చేశారు. దసరా నవరాత్రి పూజల నిమిత్తం కుటుంబంతో వేరే ప్రాంతంలో ఉన్న వజ్రం, వెంటనే అదే బత్తిలి రోడ్డులో కూతవేటు దూరంలో ఉన్న కొత్తూరు ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. మంటలు భారీగా వ్యాపిస్తుండడంతో చుట్టుపక్కల షాపుల యజమానులు సైతం భయాందోళనకు గురయ్యారు. ఆపద సమయంలో దూసుకురావాల్సిన ఫైర్ ఇంజన్ రెండు గంటల ఆలస్యంగా వచ్చింది. ఫైర్ ఇంజన్ సిబ్బంది కాసేపు నీళ్లు చల్లారు. ఆ తర్వాత నీళ్లు అయిపోయాయి అంటూ అగ్నిమాపక కేంద్రానికి తిరిగి తరలిపోయారు. ఆ తర్వాత, పాలకొండ నుండి మరో అగ్నిమాపక శకటం చేరుకుంది. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దుకాణం మొత్తం కాలి బూడిదైంది. మిగిలిన బూడిదపై నీళ్లు చల్లి తమ పని అయిపోయిందనుకుని తిరిగి అగ్నిమాపక సిబ్బంది వెళ్లిపోయారు. ఈ ఘటనలో సుమారు కోటి రూపాయలకు పైగానే ఆస్తి నష్టం జరిగిందని షాపు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కొత్తూరు అగ్నిమాపక సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఫైర్ ఇంజన్ వాహనంలో సరిపడా నీటిని నిల్వ చేసుకోకపోవడం ఏంటని పలువురు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.

## ఎరువుల పంపిణీలో
# సాంకేతిక వినియోగించండి

* రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు * వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష

**కోటబొమ్మాళి, సెప్టెంబరు29 (వార్త):** రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రానున్నరోజుల్లో సాంకేతికతను వినియోగించుకుని ఎరువులు పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఆధార్ అనుసంధానం చేసి రైతులకు ఎరువుల పంపిణీకీ చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ఒక్కరైతుకు కూడా ఎరువులు అందలేదన్న ప్రశ్న రాకూడదన్నారు. గతం కంటే లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు మంజూరు చేశామని తెలిపారు. ఎరువుల పంపిణీకి సమగ్ర ప్రణాళికను ముందుగానే రూపొందించుకోవాలన్నారు. నానో ఎరువుల ఆవశ్యకత, వాటి ప్రయోజనాలు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన మేరకే ఎరువులు, పురుగుమందులు వాడేలా వివరించాలని సూచించారు. డ్రోన్ల ద్వారా పిచికారి చేయడం ద్వారా రైతులు మెరుగైన లాభాలు పొందవచ్చున్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ జేడీ త్రినాథరావు, ఏడీలు, ఏవోలు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## వీఆర్వోకు మున్సిపల్ చైర్మన్ పరామర్శ

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** కాశీబుగ్గ విఆర్ఓ రుంక్ భీమారావు అనారోగ్య కారణంగా గుండెలో స్టంట్ వేసుకుని చికిత్స తీసుకున్నందున పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు సోమవారం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి ఆరా తీస్తూ తొందరగా కోలుకోవాలని దేవుని కోరుకున్నారు. ఈయన తోపాటు వల్లభ వైకుంఠ రావు, డి నాగు, పాలవలస లక్ష్మణరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## రైతులు ఆనందంగా ఉండాలనే సంక్షేమ పథకాలు అమలు

**-మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29(వార్త):** ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన బగాది శేషు, కార్యవర్గ సభ్యులు 14 మంది సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరై పాలకమండలి సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మార్కెట్ కమిటీ అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ రంగ అభివృద్ధిలో మార్కెట్ కమిటీలు అత్యంత కీలకమని, రైతుల నుంచి ఉత్పత్తులు సేకరించడంతో పాటు వారికి అవసరమైన సహకారాన్ని అందించాల్సి ఉంటుందని అన్నారు. ఇతర జిల్లాల తరహాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలు అభివృద్ధి చెందాలని సూచించారు. మార్కెట్ కమిటీని బలోపేతం చేసేందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోందని రైతులకు వీటీ ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకీ తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు మంచి పదవులు లభిస్తున్నాయని ఆనందంగా ఉందని చెప్పారు. తొలుత చైర్మన్ బాగాది శేషగిరిరావు, డైరెక్టర్లుతో ప్రమాణం స్వీకారం చేయించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, నాలుగు మండలాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.





## డిజిటల్ బుక్‌తో భరోసా

**జి.సిగడాం, సెప్టెంబరు 29(వార్త):** కూటమి పాలనలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు, దాడులు. కక్ష సాధింపు చర్యలు చేపట్టి బెదిరింపులకు పాల్పడుతున్నా.. భయపడేది లేదని, వాటిని ఎదుర్కొనేందుకు, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు డోల వెంకటరమణ, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకటరమణ వెల్లడించారు. మండల కేంద్రంలో సోమవారం డిజిటల్ బుక్ అవిష్కరించారు. విలేఖర్లు తో సమావేశం నిర్వహించారు. ఈ 'సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందన్నారు. కూటమి పాలనలో అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలకు అండగా నిలవడానికే పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనతో డిజిటల్ బుక్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. వేధింపులు, దాడులు, అన్యాయానికి గురవుతున్న నాయకులు, కార్యకర్తల సమస్యలను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక అన్యాయం చేసిన వారు ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టబోమని, చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. డిజి టల్ బుక్, మండల, గ్రామ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే సంక్షేమం, అభి వృద్ధిపై దృష్టి సారించాలేగాని, కక్ష సాధింపు రాజకీ యాలు సరికావన్నారు. కూటమి పాలనలో లోటు పాట్లు, యూరియా కొరత వంటి సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో సామాజిక మాధ్యమాలు కీలక పాత్ర పోషించగా, వాటిని జీర్ణించుకోలేని కూటమి ప్రభుత్వం, నాయకులు వారిపై దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించి భయభ్రాం తులకు గురి చేస్తుందన్నారు. అక్రమ కేసులు పెడుతున్న పోలీసులను కోర్టులు ఆక్షింతలు వేసి, కేసును సీబీఐకి అప్పగించిన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నా.. ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తా యన్నారు.ఈ సమావేశంలో మండల సర్పంచ్లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పార్టీ వివిధ శాఖ నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ కుమార్ నాయక్‌కు ఘన సన్మానం

**మందస, సెప్టెంబరు 29(వార్త):** ప్రముఖ జానపద, సినీ కళాకారుడు డాక్టర్ కుమార్ నాయక్ ఘన సన్మానం జరిగింది. మందస మండలంలోని అంబుగాంలో జరుగుతున్న దేవి నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి భవన నిర్మాణ కార్మిక సంఘం, జై భవాని మోటార్ యూనియన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కుమార్‌నాయక్ ను ఘనంగా సత్కరించారు. సుదీర్ఘకాలంగా ఉద్దాన ప్రాంతంలో జానపద కళలను ప్రోత్సహిస్తూ, ప్రదర్శనలు ఇస్తూ, సాహిత్య గోష్టిలను, నాటక ప్రదర్శనలను చేస్తూ ముందుకు సాగుతున్నందుకు సత్కారం చేశామని నిర్వాకులు తెలిపారు. డాన్స్ ఢీ కొరియోగ్రాఫర్ గురు, వెస్టన్ డాన్స్ కొరియోగ్రాఫర్ రిషికేష్ లకు కూడా ఇదే వేదికపై సత్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బల్ల మాధవరావు, జై భవాని మోటార్ యూనియన్ అధ్యక్షుడు రాజమండ్రి రాజారావు, మాజీ ఎంపీటీసీ చౌదరి మురళి, కళాకారుడు మజ్జి భాస్కరరావు, మజ్జి హేమరాజు, రెల్ల జగదీష్, మజ్జి వైకుంంరావు, బత్తిన తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీముఖలింగం హుండీ ఆదాయం రూ.2,13,803లు



**జలుమూరు, సెప్టెంబరు 29(వార్త):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం 90 రోజుల ఆదాయం రూ.213,803లు లభించిందని కార్య నిర్వహణ అధికారి వాసుదేవరావు తెలిపారు. స్థానిక సత్యసాయి భజన సభ్యులు, ఆలయ అర్చకులు పలువురు పాల్గొన్నారు.

## అలుదులో సీసీ రోడ్లు నిర్మాణం ప్రారంభం

**సారవకోట, సెప్టెంబరు 29(వార్త):** అలుదు పంచాయతీ అలుదు గ్రామ రెల్లివీధిలో రూ. లక్షతో ఖర్చులతో వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం సోమవారం చేపట్టారు. ఈ పనులు సర్పంచ్ చాకిపల్లి దండాసి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. వీటిని పంచాయతీ ప్రతినిధి మండల వైసీపీ అధ్యక్షుడు వంశీ కృష్ణ పరిశీలించారు.



## ముంబైలో 'వర్తమానం నుండి గతం వైపు' పుస్తకావిష్కరణ

**మందస, సెప్టెంబరు 29(వార్త):** మూఢనమ్మకాల నిర్మూలనా సంఘం ఆధ్వర్యంలో ముంబాయి మహానగరంలో 1920లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిర్మించిన మూక్ నాయక్ పత్రిక ఆఫీసులో( ప్రస్తుతం అంబేద్కర్ భవన్) రచయిత మామిడి కోదండరావు రచించిన 'వర్తమానం నుండి గతం వైపు' పుస్తక ఆవిష్కరణ సభ జరిగింది. సభకు కుల నిర్మూలన పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.అభినవ్ అధ్యక్షుడుగా వ్యవహరించారు. పుస్తకంలో కులం, వర్గం సమాజంలో ఏ విధంగా ఏర్పడ్డాయి, మనువాద శక్తులు సమాజాన్ని ఏ విధంగా దోపిడీ చేసి వారి దోపిడీని సజీవం చేసుకోవడానికి సమాజాన్ని వెనుకకు ఏ విధంగా మరుల్చుతున్నారో పుస్తకంలో వివరించారన్నారు. అధ్యక్ష ఉపన్యాసం అనంతరం రచయిత మామిడి కోదండరావు రచించిన వర్తమానం నుండి గతం వైపు పుస్తకాన్ని ప్రశ్నోదయ్, జ్ఞానోదయ్ బాల అంబేద్కరిస్టులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత చేతుల మీదుగా తొలి కాపీ అందుకున్న జాతీయ అధ్యక్షుడు బైరి నరేష్ మాట్లాడుతూ చరిత్ర అనేది గతకాలకు జ్ఞాపకమో కాలక్రమంలో మసక భారీ పోయే కథల సమూహారము కాదు.. అది మానవ సమాజపు వాస్తవ సంఘటనల వ్యక్తీకరణ అని అన్నారు. ఈ పుస్తకం ఆ దిశగా ఒక విలువైన కృషే ఈ పుస్తకమని అన్నారు. రాంప్రసాద్, మూల నివాసి మాల మాట్లాడుతూ నేడు భగత్ సింగ్ జయంతి, మూడ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ ద్వితీయ మహాసభలు, మరోవైపు పూలే అంబేద్కర్ నడయాడిన నేల ఈ అపూర్వమైన సమ్మేళనంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించడం అపూర్వమైన సందర్భమని అన్నారు. రెంజర్ల రాజేష్ మాట్లాడుతూ సమాజాన్ని పుస్తకం మేల్కొల్పుతోందని అలా మేల్కొల్పే ఓ చారిత్రిక పుస్తకాన్ని రచయిత అందించారని ఆయన ఈ సందర్భంగా రచయితకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపక జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, బైరి అచ్యుత రాజ్, చెక్కర్ల నీలకంఠం, కె.ఉమాపతి, పిట్ట జోగారావు, గీత, గుర్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జలుమూరులో సామూహిక అక్షరాభ్యాసాలు



**జలుమూరు, సెప్టెంబరు 29(వార్త):** జలుమూరులోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను చేపట్టామని ఉపాధ్యాయుడు మెండ రామారావు తెలిపారు. సోమవారం పాఠశాలలో ముందుగా సరస్వతి మాత విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులు కొత్తగా చేరుతున్నారని ఈ క్రమంలో వారితో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయనతో పాటు స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారుల దసరదాలు..ఆట..పాటలు



**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29(వార్త):** సుమారుగా 25 సంవత్సరాల క్రితం వరకు పాఠశాల ఉపాధ్యాయులు వివిధ వేషాధారణ గల పిల్లలతో కలసి బాణాలు తో పువ్వులు విసిరి దసరా పాటలతో వీధుల్లో తిరిగితే గ్రామస్తులు పిల్లలను తమ ఇంటివద్దకు పిలిపించుకొని దసరా పాటలు పాడిరచుకొనే వారు. చిన్నారులను దేవతా మూర్తులుగా భావించి దీవెనలు పొందితే సిరిసంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలుతో వుంటామని విశ్వసించేవారు. కానీ ఈ ఆధునిక కృత్రిమ మేథా యుగంలో పాత సంస్కృతి, సంప్రదాయాలు మట్టి కలిసిపోయాయి. వాటిని వెలికితీసి కొత్తపల్లి జిల్లా పరిషత్‌కి చెందిన పిల్లలు సరస్వతీ పూజ అనంతరం నేటి కాలం లోని ఆధునికత ను దసరా పాటలకు జోడిస్తూ సామాజిక చైతన్యం కలిగించేలా సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు, మాయమైపోయాడు మనగాంది తాత, కొత్తపల్లి లోన భాగోతలాట, సారాలు తాగొద్దు ఖైనీలు వద్దు అంటూ 15 పాటలను వీధులలో వేషధారణలో తిరిగి పూలతో బాణాలు వేసి ఆకట్టుకున్నారు. డ్రగ్స్ వద్దురా మామ అంటూ పాడే పాట ప్రస్తుత పరిస్థితులలో దేశం పై వారి బాధ్యతను తెలియజేస్తుంది. చిన్నారులను మెచ్చి ఇచ్చిన కానుకలతో తాము క్రీడా సామగ్రి కొంటామని విద్యార్థి నాయకులు సుగుణ,జ్ఞానేశ్వరి తెలియజేశారు. అలాగే వీధుల్లో పిల్లలతో పేరెంట్స్ కమిటీ చైర్మన్ అల్లాడ రుక్మిణి,ఉప చైర్మన్ నాగేశ్వర రావు, కో ఆప్షన్ సభ్యులు సంతోష్ ,ఉపాధ్యాయులు షణ్ముఖ రావు,తిరుపతిరావు, గోవిందరావు గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్ర శ్రీశయన సాధికారిక కమిటీ మెంబర్ బూర్ల కృష్ణంరాజు అన్నారు. సోమవారం కిస్టుపురంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తడి చెత్తకి ఒక డస్ట్ బీన్, పొడి చెత్తకి ఒక డస్ట్ బిన్ ఇచ్చి రోజు వారి కార్యక్రమంలో ఇంటి ముందుకు వచ్చే రిక్షాలోనికి వేయమని ప్రజలను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సెక్రెటరీ సంతోష్‌కుమార్‌నాయుడు, గ్రామ అధ్యక్షుడు తులసిరావు, బాబురావు, బుర్ల డిల్లేశ్వరరావు, బుర్లే ప్రసాద్‌రావు, సెక్రటరీ కంచరాన సాయి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ప్రభుత్వ ఆర్థికసాయం అందించేందుకు కృషి

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29(వార్త):** ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రిలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.కోటి ఇటీవల మరణించారు. వారి కుంటుంబానికి అండగా నిలిచారు ఆసుపత్రి సిబ్బంది. కోటబొమ్మాళి పార్టీ కార్యాలయలో కోటి భార్య రత్నంకు రూ.50 వేల రూపాయల నగదును మంత్రి చేతుల మీదుగా ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో డా.గణేష్, ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ గోవిందరావు, పీఏసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ పాల్గొన్నారు.






## టిడ్కో ఇళ్లను మార్చికి అందజేస్తాం

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** టిడ్కో ఇండ్ల ను మార్చి, 2026 సరికి అబ్ధిదారులకు అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం లో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు, టిడ్కో ఇల్లు మంజూరు, ఖాళీ స్థలాల పన్ను కొరకు వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. అందులో బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు కొరకు-06, టిడ్కో ఇల్లు మంజూరు కొరకు - 4 ఖాళీ స్థలాల పన్ను కొరకు - 3 మొత్తం 13 దరఖాస్తులు అందినట్లు, ముఖ్యంగా టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల ను మార్చి, 2026 సరికి అబ్ధిదారులకు అందించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.

## రహదారుల అభివృద్ధికి కృషి



**నరసన్నపేట, సెప్టెంబరు 29(వార్త):** నరసన్నపేటలో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని సర్పంచ్ బూరెల్లి శంకర్రావు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు తెలిపారు. సోమవారం నరసన్నపేట శ్రీదేవి నగర్లో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ.. పంచాయితీకి వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.

## సరస్వతీ పూజలో 200 మంది విద్యార్థులు



**సారవకోట, సెప్టెంబరు 29(వార్త):** సారవకోటలో దేవీ నవరాత్రుల సందర్భంగా సోమవారం సరస్వతి దేవి పూజను 200 మంది విద్యార్థులుచే నిర్వహించినట్లు దేవీ ఉపాసకులు మోహన్ శర్మ తెలిపారు. ఒకటవ తరగతి నుంచి డిగ్రీ విద్యార్థులు వరకు ఈ పూజలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా దాతలు విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులు, ఐస్ క్రీమ్, మిఠాయిలు ఇచ్చారని ఏం శర్మ తెలిపారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు పెరుగుతున్నందున ఆనందంగా ఉందన్నారు.

## వెంకన్న సన్నిధిలో ఎమ్మెల్యే దంపతులు

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** తిరుమల తిరుపతి సన్నిధానంలో నిర్వహిస్తున్న శరన్న రాత్రుల బ్రహ్మోత్సవాల పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆమె భర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సోమవారం హాజరయ్యారు. ఎమ్మెల్యే దంపతులు ప్రార్థన చేస్తూ దసరా సందర్భంగా ప్రజలకు మేలు చేకూరాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని తులత్వగాలని ప్రార్థించారు ప్రార్థించారు. ఆ ధ్యావదేవుని నియోజవర్గంలో సమస్యలు లేకుండా చూడాలని, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## శతాబ్ధి వృక్షాన్ని సందర్శించిన నగరంపల్లి విద్యార్థులు

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** నగరంపల్లి జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరితదళ క్లబ్ (ఎన్జీసి క్లబ్) ఆధ్వర్యంలో విద్యార్థులు ఉద్దానం రామకృష్ణాపురంలో గల వందేళ్ల చరిత్ర కలిగిన అతి పెద్ద మర్రిచెట్టు (వట వృక్షం)ను సోమవారం సందర్శించారు. ఎన్జీసి క్లబ్ క్లస్టర్ కోఆర్డినేటర్, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు కొయ్యల శ్రీనివాసరావు మార్గదర్శనంలో ఈ కార్యక్రమం జరగగా ఇది సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఇంత పెద్ద ఒకే మర్రిచెట్టు అని, గ్రామంలో ఇప్పుడున్న పెద్దలకు ముందునుంచే ఇది ఉందని చెబుతున్నారు. అంటే వందేళ్లకు పైగా ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడ స్థానికులకు ఇలవేల్పు అయిన శ్రీరామచండేశ్వరి అమ్మవారుని గ్రామదేవతగా కొలుస్తారు. ఈ మర్రిచెట్టు కిందన ఈ గ్రామదేవతను దైవంగా భావించి ఆరాధిస్తారు. కనుక ఈ చెట్టును కూడా పూర్వీకులు నుంచి సంరక్షిస్తున్నారు. మర్రిచెట్టు నుంచి వచ్చే ఊడలు పెరిగి నేలలోకి పాతుకు




పోవడం వలన ఎకరం విస్తీర్ణంలో ఈ చెట్టు విస్తరించిందని. దీని అసలు మొదులు ఏదో ఎవరికీ తెలియదని ఇదో గొప్పవిషయమని ఉద్దాన ప్రాంతానికే మణిహారమని శ్రీనివాసరావు విద్యార్థులకు వివరించారు. ఇలాంటి అరుదైన చెట్లును కాపాడుకోవడం ద్వారా జీవవైవిధ్యాన్ని సంరక్షించవచ్చని తెలిపారు.

## నిరుపేదల ఇళ్లపై చంద్రబాబు అసత్య ప్రచారం




**పలాస, సెప్టెంబరు 29(వార్త):** వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఐదేళ్లలో 31.19 లక్షల కుటుంబాలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేశారని, దాదాపు 22 లక్షల కుటుంబాలకు ఇల్లులు మంజూరు చేశారని, ఆ ప్రభుత్వం దిగి పోయిన నాటికి సుమారు తొమ్మిది లక్షల పైగా ఇల్లులు పూర్తి చేయడం జరిగిందని, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న 15 ఏళ్లలో పేదల ఇండ్ల నిర్మాణం గురించి ఏమాత్రం ఆలోచన చేశారో ప్రజలకు తెలుసునని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు అన్నారు. సోమవారం ఆయన పలాసలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర కాలం పాటు కావస్తున్న గాని నిరుపేదలకు ఇల్లుల నిర్మాణం గురించి పెద్దగా ఆలోచన చేయకుండా, ప్రస్తుతం 6.15 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని, వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేస్తామని చెప్పడం పచ్చి అబద్ధమని బమ్మిడి దుర్యోధనరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు లక్షల ఇల్లులు నిర్మించిందని, అందుకోసం రూ. 2200 కోట్లు ఖర్చు చేశామని, దీపావళి కానుకగా మరో మూడు లక్షల ఇల్లులు పూర్తి చేస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో అబద్దానికి తెర లేపేరన్నారు. బీసీలకు, 50వేల రూపాయలు, ఎస్సీలకు 70 వేల రూపాయలు, ఎస్ టి లకు ఒక లక్ష రూపాయలు వరకు పెంచి ఇస్తున్నామని మరో అబద్ధాన్ని చంద్రబాబు చెప్పాడు అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు లేదా మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తున్నామని మరో అబద్ధానికి చంద్రబాబు తెర లేపేరన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఒక్కొక్క ఏరియాలో వందల ఎకరాల్లో పదివేలకు పైగా లేఅవుట్లు వేసి ఊర్లను తలపించేలా కొత్తగా ఇల్లు నిర్మించడం జరిగిందన్నారు. నాటి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 71.811 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. ఎకరం ఐదారు కోట్ల విలువచేసే భూములను నాటి ప్రభుత్వమే కొనుగోలు చేసి పేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చిందన్నారు. ఒక్కో ఫ్లాట్ విలువ రూ.3.50 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ధర పలుకుతుందని, రూ. 76 వేలకోట్ల విలువైన ప్లాట్లను నిరుపేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. నాడు జగనన్న కాలనీలు 17,005 ఏర్పాటు చేయడం జరిగిందని, చాలా ఇల్లులు అనేక దశల్లో ఉన్నాయన్నారు. దాదాపు రెండు లక్షల టిట్కో ఇళ్లను ఒక్క రూపాయికే పేదలకు వైయస్ జగన్ అందించారన్నారు. 2024 ఎన్నికల నాటికి మరో రెండు లక్షలు ఇల్లులు పూర్తయ్యే దశలో ఉంటే వాటిని కూడా చంద్రబాబు తన ఖాతాలో వేసుకుంటున్నాడన్నారు. సెంటు స్థలం సమాధి కట్టుకోవడానికి పనికిరాదని చంద్రబాబు చేసిన ప్రచారం ఇంకా రాష్ట్రంలో నిరుపేద ప్రజలు మర్చిపోలేదు అన్నారు. నాటి ప్రభుత్వంలో నిరుపేదల ఇండ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ. 1.80 లక్షలు వెచ్చించడం జరిగిందని, డ్వాక్రా సంఘాల్లో సభ్యులుగా ఉన్నవారికి ఆదుకోవడానికి రూ. 35 వేలు పావలా వడ్డీకే ఇచ్చారన్నారు. రూ. 15 వేలు విలువచేసే ఉచిత ఇసుకతోపాటు స్టీలు, సిమెంటు వంటి 12 రకాల సామాగ్రి కొనుగోలు లో రూ.40 వేల మేర లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ఆ విధంగా ఒక్కో ఇంటి నిర్మాణం కోసం రూ.2.70 లక్షల మేర ఖర్చు చేయడం జరిగిందన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణం కోసం చేసిన ఖర్చు అక్షరాల రూ. 32,909 కోట్లు అని బమ్మిడి దుర్యోధన రావు చెప్పారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అబద్ధాలు మానుకొని, అసత్య ప్రచారాలు మానుకొని క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకపోతే ప్రజలు నడిరోడ్డుపై కూటమి ప్రభుత్వ పాలకులకు నిలదీసే రోజులు రాకమానవని బమ్మిడి దుర్యోధనరావు హెచ్చరించారు.

## నిరుద్యోగులకు బాసటగా వే టు సక్సెస్

**మందస, సెప్టెంబరు 29(వార్త):** వే టు సక్సెస్ సంస్థ నిరుద్యోగులకు ఇది ఒక మంచి బాసట అని పలువురు వక్తలు అన్నారు. వే టు సక్సెస్ సంస్థ 8వ వార్షికోత్సవం విజయవంతంగా ఎర్రముక్కాం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ వే టు సక్సెస్ సంస్థ ఒక మహా వృక్షమన్నారు. 8 సంవత్సరాలో వ్యవస్థాపకుకుడు దామోదర్ చేసిన సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు తెలిపారు. విశాఖపట్నంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కార్తీక్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇది ఒక మంచి బాసట అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు సంస్థ సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా ముందుంటామని మరి కొంతమంది ప్రముఖులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వే టు సక్సెస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలు జరిగాయి. రాష్ట్రస్థాయి ఓపెన్ క్విజ్ పోటీలలో విజేతలుగా ప్రథమ స్థానం కేసుపురం, ద్వితీయ, తృతీయ స్థానాలలో విజయనగరం, నాలగవ స్థానం శ్రీకాకుళం కైవసం చేసుకున్నాయి. కార్యక్రమంలో సుమారు 25 స్వచ్ఛంద సంస్థలను వే టు సక్సెస్




సంస్థ సభ్యులు సన్మానించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు అనంతరావు, సెక్రటరీ మనోజ్, సురేష్, శ్యామ్, భ్రమరాంబ, బాబురావు, మురళి, హరి, హేమరాజు యువజన సంఘం గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## రోడ్లపై గుంతలు పూడ్చండి

**కౌన్సిల్ సమావేశంలో నిలదీసిన**

**వైస్ చైర్‌పర్సన్ స్వర్ణమణి**

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు29(వార్త):** మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు ల పై గుంతలు పూడ్చాలని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణ మణి అధికారులు ను నిలదీశారు. చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షత న కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. రోడ్డు ల పై గుంతలు వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రశ్నించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనుల టెండర్ల ను కౌన్సిల్ ఆమోదించింది. సమావేశంలో కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నయనానందం.. వాసుదేవుని నిజరూపం

**-స్వామి దర్శనానికి ఉత్తర ద్వార అనుమతి - భక్తి, శ్రద్ధలతో శరన్నవరాత్రుల పూజలు**

**మందస, సెప్టెంబరు 29(వార్త):** వాసుదేవుని సన్నిధిలో శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీవాసుదేవపెరుమాళ్, శ్రీరాజ్యలక్ష్మి పూజలు భక్తి, శ్రద్ధలతో జరుగుతున్నాయి. ప్రతీ రోజూ ఉభయదారులుగా దంపతులతో పాటు భక్తులచే పూజలు నిర్వహిస్తున్నారు. సోమవారం స్వామికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. వాసుదేవుని జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి క్షీర, జల, మకరందాలతో అభిషేకాలు కావించారు. స్వామి నిజరూపాన్ని దర్శించుకుని, భక్తులు ఆనందపరవశులయ్యారు. సాయంత్రం యథావిధిగా శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారి పూజలు నిర్వహించారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

**-మంత్రి అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, సెప్టెంబరు 29(వార్త):** ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజక వర్గం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు తమ వినతని అందజేశారు. వచ్చిన వినత పత్రాలను స్వయంగా పరిశీలించి గ్రీవెన్స్ కు హాజరైన రెవెన్యూ, ఇరిగేషన్ రహదారులు,పంచాయితీ ,విద్యుత్ శాఖ అధికారాలకు అక్కడి కక్కడే ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునే విధంగా ఆదేశించారు.ప్రజల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు.అర్హత ఉన్న ప్రతి ఇక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం



జరుగుతుందని అన్నారు.

కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలు ఆరోగ్యంగా ఉండాలి

**సారవకోట, సెప్టెంబరు 29(వార్త):** బుడితి సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ,ప్రతి ఇంటి అభివృద్ధి, ప్రతి గ్రామ అభివృద్ధి మహిళల ఆరోగ్యం మీదే ఆధారపడి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వంటి కార్యక్రమాలు మహిళలకు మాత్రమే కాకుండా, వారి కుటుంబాలకు, సమాజానికి కూడా బలమైన పునాది వేస్తాయి. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.ఈ కార్యక్రమంలో %ణజనూ%, హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది ,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి సహకరించండి

**- వ్యాపారస్తులకు కొంతమేర అసంతృప్తి - నిరసన తెలియజేస్తూ కౌన్సిలర్ ఆశరాణి వాకౌట్**

**పలాస, సెప్టెంబరు 29(వార్త):** కౌన్సిలర్ గా గౌరవంగా పనిచేసే అందరి సహకారంతోనే పనిచేశామని, కౌన్సిలర్ కు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. సోమవారం పలాస మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటి రోడ్డు విస్తరణతో వ్యాపారస్తులు కొంతమేర అంతృప్తిగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ అభివృద్ధిని పార్టీలకు అతీతంగా పనిచేసే భాగ్యం కల్పించడం మీ అందరి సహకారంతో పనిచేశామని అన్నారు. అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ కోరారు. కౌన్సిల్ సమావేశంలోని ఏ జెండాలో అంశాలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పదో వార్డ్ కౌన్సిలర్ శర్వాన గీతారాణి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను ఆర్పీలు బెదిరిస్తున్నారని, సమావేశాలకు రాకపోతే డ్వాక్రా సంఘాల నుంచి ప తొలగిస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై కౌన్సిలర్ జోగి త్రివేణి స్పందిస్తూ సమావేశాలకు గత నుంచి , ఆర్ పిల ద్వారా సంఘాలకు చెప్పడం ఆనవాయితీగా వస్తుందని సమాధానం చెప్పారు. దీనిపై కౌన్సిలర్ గీతారాణి స్పందిస్తూ డ్వాక్రా గ్రూపులకు వెల్లొద్దని చెప్పడం లేదని, గ్రూపు నుంచి తొలగిస్తామని చెప్పడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. చైర్మన్ స్పందిస్తూ ఇప్పటివరకు అటువంటి వారిని ఎప్పుడైనా తొలగించారా అంటూ విసించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవడం సర్వసాధారణమని చైర్మన్ అన్నారు. దీని కార్మికుల దృష్టిలో పెట్టుకొని సమావేశాలకు రమ్మనడం దురదృష్టకరమని కౌన్సిలర్ గీతారాణి అన్నారు. కౌన్సిలర్ కర్రి మాధవరావు మాట్లాడుతూ గతంలో పనులు చెప్పినప్పటికీ అధికారులు స్పందనలేదని, గత నాలుగేళ్లుగా సమస్యలు చెపుతున్న పట్టించుకోవడంలేదని సభా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై డి ఈ కనకరాజు స్పందిస్తూ ఇప్పటికే తాళబద్ర రోడ్డు పనులు ప్రారంభించామని, గతంలో సి ఆర్ లు తీసుకొని ఉన్నామని, ఇంకా అలాంటి ప్రపోజల్ ఉంటే సి ఆర్ లు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ విభాగం పనిచేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్ తంగుడు ఆషారాణి మాట్లాడుతూ మా వార్డు అంటే చిన్న చూపని, తనను చిన్న చూపు చూస్తున్నారని అంటూ నిరసన వ్యక్తం చేస్తూ ఆమె సభ నుంచి వాక్ అవుట్ చేశారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ అధికారుల సహకారంతో, కౌన్సిలర్ సహకారంతో బ్రహ్మాండంగా అభివృద్ధికిఅధికారులు సహకారం చేశారని, అధికారులకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, కౌన్సిలర్ లు జీ సూర్యనారాయణ, డొక్కరి త్రివేణి, ఎస్ సింహాచలం, అధికారులు పాల్గొన్నారు.

## శిష్టకరణ సంఘ అధ్యక్షుడిగా రాంబాబు



**నరసన్నపేట, సెప్టెంబరు 29(వార్త):** నరసన్నపేట శిష్టకరణ సంఘ భవనంలో ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సదాశివుని రాంబాబు, ప్రధానకార్యదర్శి రాజమహంతి గోవిందరావు, కోశాధికారి బలివాడ కృష్ణారావు, ఉపాధ్యక్షులు ఆర్.శ్రీధర్, ఎ.పి.వి రమణమూర్తి, ఆర్.వి రమణయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ కుప్పిలి వైకుంఠరావు కార్యదర్శుల ఉరిటి. శేఖర్ రావు, ఆర్.కాళీదాసు, సదాశివుని సింహాచలం, ఎస్.ఎం ప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శిగా చౌదరి రవికుమార్, జాయింట్ సెక్రటరీగా చౌదరి కాంతారావు, బెహార మోహనరావు, డబ్బిరు రవి కుమార్, రఘుపాత్రుని సుజాత, ఉరిటి జగన్నాధం, ముఖ్య సలహాదారుడు సదాశివుని కృష్ణ, సలహాదారులు బురవెల్లి భాస్కరరావు, కస్పా ప్రసాద్, శ్రీనివాసరావు, ఉరిటి రాధాకృష్ణ, కుప్పిలి శ్రీనివాసరావు, ఎన్.రాజ గోపాల్, యు.ఎన్.వి ప్రసాద్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ 56వ సర్వసభ్య సమావేశం



**పలాస, సెప్టెంబరు 29(వార్త):** ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ 56వ సర్వసఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ 56వ సర్వసభ్య సమావేశంలోభ్య సమావేశం కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అధ్యక్షతన 56వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024- 25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ప్రొవిజన్ ఆర్థిక లావాదేవీలను చైర్మన్ షేర్ హెూల్డర్స్ కి వివరించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరం సంబంధించిన ఫైనల్ ఆడిట్ రిపోర్ట్ ఏ.జి అడిట్ పూర్తికానందున ఈ 56 వ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తూ తీర్మానం చేసి, కాగ్ ఆడిట్ నివేదిక పూర్తి అయిన వెంటనే మరొక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యులందరికీ నిబంధనల ప్రకారం ముందుగానే తెలియజేసి కూలంకుషంగా చర్చించి ఆమోదం తెలుపుకుంటామని సభ్యులకు తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ %ఁ% ఏం. డి డాక్టర్ శేఖర్ బాబు, ఎపిటిపీసీ 2022-23,2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క కార్యకలాపాలను ఏజీ వారు సమర్పించిన ఆడిట్ రిపోర్ట్ తెలియజేస్తూ రాబోయే జనరల్ బాడీ సమావేశానికి సమగ్ర చర్చ జరిపి వాటిని ఆ చైర్మన్ దగ్గర ముందుగానే సమావేశం కోసం అనుమతి తీసుకుని సభ్యులందరికీ నిబంధనల ప్రకారం నోటీస్ జారీచేసి సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నియమించిన షేర్ హెూల్డర్స్ సెక్రటరీ ఎస్. హనుమంతరావు, డిప్యూటీ సెక్రటరీఎస్. వి. వీరకుమారి,అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, కంపెనీ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, జనరల్ మేనేజర్ హనుమాన్ నాయక్, మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఇంటర్నషిప్



**ఇచ్ఛాపురం, సెప్టెంబరు29(వార్త):**స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులుకు సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు వృత్తి విద్యలో భాగమైన ఐటి, ఫుడ్ ప్రాసెస్సింగ్, ఎలక్ట్రానిక్ ట్రేడ్‌లో ఇంటర్నషిప్ ప్రోగ్రాంను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సూర్యరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బెల్లుపడలో ఉన్న సచివాలయం ను సందర్శించి ఇంటర్నషిప్ లో విద్యార్థులు ఏ ఏ విషయాలు నేర్చుకున్నరో అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. ఉపాధ్యాయులు జోగేష్, గణేష్, ఒకేషనల్ టీచర్‌లు మల్లేష్, ప్రశాంత్ సాహు జ్యోతి పాల్గొన్నారు.

## బాలకృష్ణా పురం లో భూముల రీ సర్వే

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు29(వార్త):** బాలకృష్ణాపురంలో భూముల రీ సర్వే నోటీసులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ సర్వే మరియు సరిహద్దుల చట్టం, 1923 లో 9 (2) సెక్సెన్ ప్రకారము నోటీస్ లు అందజేశారు. కార్యక్రమంలో బాలకృష్ణాపురం సర్పంచ్ ప్రతినిధి బోరుబద్ర లోహిదాసు, సర్వేయర్ పిట్ట సాయి కుమార్ వీఆర్వో ఢిల్లీరావు, వీఆర్ఏ కృష్ణ, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



## పీఎం స్వనిధి 2.0 లోక కళ్యాణ్ మేళా

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు29(వార్త):** మెప్మా ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం స్వనిది 2.0 'లోక కళ్యాణ్ మేళా' పథకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ భాస్కరరావుఅధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనమెప్మా వ్ రాము మాట్లాడుతూ, వీధి విక్రయదారులు మరియు చిన్న వ్యాపారులు పీఎం స్వనిది 2.0 ద్వారా మూడవ విడత వరకు రుణ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. మొదటి విడతలో రూ.15,000, రెండవ విడతలో రూ.25,000, మూడవ విడతలో రూ.50,000 వరకు రుణాలు అందనున్నట్లు వివరించారు.ఇప్పటివరకు రుణాలు పొందని అర్హులైన లబ్దిదారులు మెప్మా కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బ్యాంకులు అర్హులైన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డి సి సి బి బ్యాంక్ మేనేజర్ అనిత పండా ,స్టేట్ బ్యాంక్ మేనేజర్ మనోజ్ వర్మ ,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మోహన్ రావు, ఇండియన్ బ్యాంక్ , గ్రామీణ బ్యాంక్ ,యూనియన్ బ్యాంకు మేనేజర్లు మెప్మా సిబ్బంది సంతోష్, శ్రీనివాస్ లు,హెల్త్ సిబ్బంది, టౌన్ వెండింగ్ కమిటీ వీధి వ్యాపారులు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546